# నవజాత శిశువుల సంరక్షణలో రక్షణ కవచంలా నియోనాటల్ అంబులెన్స్ లు

- నవజాత శిశువుల మరణాల నివారణే లక్ష్యంగా కార్యాచరణ
- అత్యాధునిక వైద్య పరికరాలతో శిశువులకు సేవలు
- జిల్లాలో ఎక్కడ నవజాత శిశువుకు ఆపద వచ్చిన మేమున్నామంటూ ముందడుగు












జగిత్యాల నవంబర్ 02(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో అత్యాధునిక పరికరాల తో రాష్ట్రవ్యాప్తంగా 33 నియోనా టల్ అంబులెన్సు సేవలను ప్రభుత్వం ఆధునికీకరించింది. పసికందుల మరణాల నివారణే లక్ష్యంగా 2023ఆగస్టులో ప్రారం భమైన నియోనాటల్ అంబులెన్స్ లను ప్రభుత్వం 2024 ఫి బ్రవరిలో అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ నియోనా టల్ వెంటిలేటర్ల,నియోనాటల్ ఇన్క్యుబేటర్లతో అంబులెన్స్ లను ఆధునీకరించింది. ఈ అంబులెన్సు లను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అందుబాటులోకి తెచ్చిం ది. అందులో భాగంగానే జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న నియోనాటల్ అంబులెన్స్ ప్రారంభించిన నుండి ఇప్పటి వరకు దాదాపు 3000 మం ది నవజాత శిశువులను పెద్దాసుప త్రులకు తరలించడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న నవ జాత శిశువులను కాపాడగలి గినట్లు వైద్యవర్గాలు తెలిపాయి. ప్రాణాపాయంలో ఉన్న పసికందు ల్ని సరైన వైద్య సదుపాయాలున్న పెద్దాసుపత్రులకు తరలిస్తే మరణా లను గణనీయంగా తగ్గించవచ్చని వైద్య నిపుణులు విశ్వసిస్తున్నా రు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులు తల్లి గర్భంలో నుండి పుట్టగానే ఏదో ఒక లోపంతో ఇబ్బంది పడుతూ ఉంటారు అందులో భాగంగా శ్వాస తీసు కోవడంలో ఇబ్బంది, బరువు తక్కువగా పుట్టడం, ఉమ్మనీరు మింగడం, బిడ్డ అడ్డంగా తిరగడం, పసిరికలు, వైరల్ ఫీవర్, పుట్టుకతో వచ్చే గుండెకు సంబంధించినటు వంటి పలు రకాల అనారోగ్యాలు వింటూనే ఉ ంటాం. అలాంటి ఆపత్కాలంలో మనకు గుర్తుకు వచ్చేది ఒకటే అదే 108 అత్యవస ర సేవలలో అత్యవసరంగా మెరుగై న సేవలతో 108 నవజాత శిశువు అంబులెన్స్ (నియోనేటల్) మినీ ఎన్ఐసియు గా తలపించే అత్యధి కమైన పరికరాలతో శిశువులకు సేవలు అందించడం చాలా గౌరవం గా ఉన్నది. జిల్లాలోని ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల ( పిహెచ్ సి,సిహెచ్ సి) నుంచి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి కి చికిత్స అందిస్తూ తరలించడం,మరి కొన్ని కేసులో మాతా శిశు ఆసుపత్రి నుండి కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రి కి అవసరమైతే వరంగల్ ఎంజీఎం, హైదరాబాద్ నీలోఫర్ వరకు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఇదే సమయంలో శిశువుకు ఇంక్యుబే టర్ వెంటిలేటర్ పెట్టడం వలన తల్లి గర్భంలో ఉన్న మాదిరిగానే ఉంటుంది. దీని ప్రత్యేకత ఏంటి అంటే అప్పుడే పుట్టిన శిశు వులకు వెచ్చదనం, ఆక్సిజన్ తో పాటు ఇతర అత్యవసర వైద్య సేవలు అందిస్తూ శిశువులను తరలించే టప్పుడు అత్యాధునిక వైద్య పరికరాలతో సేవలను వినియో గించడం, సరియైన సమయానికి చికిత్స అందిస్తూ ఎంతో మంది నవజాత శిశువులను కాపాడడం వారికి ఆసరాగా నవజాత శిశు వు అంబులెన్స్,నవ సంజీవినిగా తోడ్ప డుతుంది. ముఖ్యంగా జగిత్యాల జిల్లాలోని రాయి కల్ ,కోరుట్ల,మెట్ పల్లి,ధర్మపురి ఆసుపత్రుల నుండే కాకుండా 50 కిలోమీటర్ల నుండి కూడా నవజాత శిశువులను జగి త్యాల మాతా శిశు ఆసుపత్రి కి తరలించడం జరుగుతుంది. శిశువును తరలింపులో ప్రత్యేకతలు శిశువును తరలింపు సమయంలో ఆక్సిజన్ సరఫరా,ఉష్ణోగ్రత నియం త్రణ,స్టెరైల్ వాతావరణం తప్పనిస రిగా కల్పిస్తారు. సాధారణ అంబు లెన్సులో పైలట్,సాధారణ ఎమర్జె న్సీ మెడికల్ టెక్నీషియన్ మాత్రమే ఉంటారు. కాని నియోనాటల్ అంబులెన్సులో శిశు సంరక్షణలో 45రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులను వీటి సేవల్లో వినియోగిస్తారు. సాధారణ 108 లో తరలింపు సమయంలో శిశువులు ఆక్సిజన్ లోపం,హైపోథర్మియా(చలి వల్ల శరీరం వేడి తగ్గిపోవడం) కారణం గా మృతి చెందే ప్రమాదం ఎక్కువ. నియోనాటల్ అంబులెన్సులో శిశు వుకు అవసరమైన వైద్య పర్యవే క్షణ,ఉష్ణోగ్రత నియంత్రణ,వెంటి లేషన్ అందించడం వల్ల శిశువు బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. నియోనాటల్ అంబులెన్సులో ముఖ్య పరికరాలు వెంటిలేటర్, ఇంక్యుబేటర్, సిరంజి పంపు, వాల్యూమ్ ఇన్ఫ్యూషన్ పంపు, సక్షన్ ఆపరేటర్, మల్టీఛా నేల్ మానిటర్ తో పాటు శిశువుకు అత్యవసర పరిస్థితుల్లో అవసర మయ్యే మందులు కూడా అందు బాటులో ఉ ంటాయి. ఎంతోమంది నవజాత శిశువులను కాపాడుతు న్న నియోనాటల్ అంబులెన్స్ సిబ్బంది ఎం. చంద్రశేఖర్,వి. సంధ్య,సిఎచ్. రాజు,బి. కుమార స్వామి లను స్థానిక ప్రజలు మరియు నవజాత శిశువుల కుటుంబ సభ్యులు అభినందిం చారు. అమ్మ కడుపు లో రక్షణ లా నవజాత శిశువు సంరక్షణ: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ నవ జాత శిశువు కు అమ్మ కడుపు లో ఉండే రక్షణ కవచం లా నియో నేటల్ అంబులెన్స్ సేవలు అంది స్తుందని,అప్పుడే పుట్టిన శిశువు లకు నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో అందించే సేవలకు ఏమాత్రం తగ్గకుండా అన్ని రకాల అత్యాధునిక మెడికల్ పరికరాలు ఆక్సిజన్ నిష్ణాతులైన మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండి నవజాత శిశువు రక్షణకు సేవలు అందిస్తారని తెలిపారు. ప్రతి ఒక్క రు నవ జాత శిశు రక్షణకు నియో నాటల్ అంబులెన్స్ సేవలు విని యోగించుకోవాలని సూచించారు. నవ జాత శిశువు మరణాల నివారణే లక్ష్యంగా నియోనాటల్ అంబులెన్స్ సేవలు: జగిత్యాల మేనేజర్ ఐలయ్య అప్పుడే పుట్టిన శిశువులకు ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో నైనా మెరుగైన వైద్య సేవలు అంది స్తూ నవజాత శిశు మరణాల నివా రణే లక్ష్యంగా శిశువులకు రక్షణ కవచం లా నియోనాటల్ అంబు లెన్స్ సేవలు అందిస్తుందని అన్నారు.

# చివరి గింజ వరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సమస్యలకు తావు లేకుండా గ్రౌండ్ లెవల్ లో అధికారులను ఏర్పాటు చేయాలి
- రైతుల పక్షాన ఏమైనా సమస్యలు ఉంటే పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలి
- ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలి
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ వికలాంగులు వయోవృద్ధులు అండ్ ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల నవంబర్ 13 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని రాష్ట్ర సంక్షేమ వికలాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు వద్ల కొనుగోలుకు సంబంధించి ప్రత్యేకంగా రైతుల నుండి చివరి గింజవరకు ధాన్యాన్ని కోనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు గురువారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జగిత్యాల కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ యం సంజయ్ కుమార్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్లు బిఎస్ లత రాజ గౌడ్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే విధంగా అధికారులు నిర్వాహకులు మిల్లర్లు రవాణా కాంట్రాక్టర్లు అందరూ సమన్వయంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లను విజయవంతం చేయాలనీ కోరారు మళ్ళీ 15 రోజుల్లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలనీ అంతలోపు ఇప్పటి వరకు ఎదురైనా సమస్యలను పరిష్కరించాలని సూచించారు మార్క్ ఫెడ్ అధికారులతో సమీక్షించి మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు జిల్లా మంత్రిగా నిత్యం అందరికీ అందుబాటులో ఉంటానని అందరు కలిసి సమన్వ యం తో పని చేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కోరారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్యాడికి సంబంధించి తెలంగాణలో పెరుగుతుందని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సమన్వయం చేసుకుంటూ ధాన్యం కొనుగోలు చేయాలి సూచించారు అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు రోజుకు 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దానికి 15 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచితే ఆలస్యం కాకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు కౌలు రైతులకు సంబంధించి ధాన్యం కొనుగోలులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఈ సీజన్ లో 6 లక్షల వరకు ధాన్యం రావచ్చు అని అంచనా వేయడం జరిగింది కానీ వర్షాల వల్ల సుమారు 4 నుండి నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల రావచ్చని తెలిపారు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొత్తం జిల్లాలు 436 సెంటర్లకు గాను 394 ప్రారంభం అయ్యాయని తెలిపారు 56 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం కొనుగోలుకు సంబంధించి 28 కోట్ల రూపాయల విలువ వరకు రైతుల వివరాలను నమోదు చేయడం జరిగిందని ఇప్పటికే 7 కోట్ల రూపాయాలలను రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు ప్రతి మండలానికి స్పెషల్ ఆఫీసర్ తో పాటు క్లస్టర్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించామని వారు రైతుల వివరాల నమోదును పర్యవేక్షిస్తారని తెలిపారు ధాన్యం 40 శాతం హార్వెస్టింగ్ జరిగి కల్లాలోకి వచ్చిందని డిసెంబర్ 2 వ వారం లోగా కటింగ్స్ పూర్తి అవుతాయని పేర్కొన్నారు రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు వారి వివరాలను వెంటనే నమోదు చేస్తే నగదు తొందరగా 24-48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి రోజు రోజుకు ధాన్యం సేకరణ ను పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ పోర్ట్ యజమానులు వాహనాల సంఖ్య పెంచాలని మిల్లర్లు అన్ లోడింగ్ త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు మొత్తంగా 436 సెంటర్లకు గాను 299 సెంటర్లు ప్యాక్స్ 136 సెంటర్లు ఐకెపి 1 సెంటర్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ప్యాక్స్ కి సంబంధించి 299 సెంటర్లలో గ్రేడ్- ఏ కి సంబంధించి 1 లక్షా 34 వేల 940 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయగా 1280 క్వింటాళ్ల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు 136 ఐకెపి సెంటర్లలో 6 లక్షల క్వింటాళ్ల ధాన్యానికి గాను ఒక లక్ష 60 వేల ధాన్యానికి మాయిశ్చరైజేషన్ జరిగి లక్ష క్వింటాళ్ల వరకు నగదును రైతుల ఖాతాలలో జమ చేశాం అన్నారు అనంతరం అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి గన్ని బ్యాగులు టార్పలిన్ లు హార్వేస్టర్లు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు హమాలీ కొరత వల్ల ఏర్పడుతున్న ఇబ్బందిని స్థానికంగా ఉన్న ఈజీఎస్ ఉపాధి హామీ కూలీలను ఉపయోగించుకొని ప్రతి సెంటర్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేట్టు చూడాలని ధాన్యాన్ని మిల్లుకు తీసుకువచ్చే క్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా మిల్లర్లు లారీ ట్రాన్స్ పోర్ట్ యజమానులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు ఈ సమావేశంలో జగిత్యాల మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్ శ్రీనివాస్ ట్రైని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు క్లస్టర్ అధికారులు ప్యాక్స్ చైర్మన్ లు రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జనవరిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు

- అడహక్ కమిటీ కన్వీనర్ గా రాంచందర్
- అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండస్థలాలపై సర్కారుకు వినతులు



హైదరాబాద్ నవంబర్ 13(వుదయం ప్రతినిధి) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభలను వచ్చే సంవత్సరం జనవరి చివరి వారంలో నిర్వహించాలని సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం(సర్వసభ్య సమావేశం) తీర్మానం చేసింది. మహాసభల నిర్వహణ కోసం సీనియర్ జర్నలిస్ట్స్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు పి. రాంచందర్ కన్వీనర్ గా నియమించింది. మరో 23 మందితో అడహక్ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాంచందర్ అధ్యక్షతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ, ఉపాధ్యక్షులు జి. మాణిక్ ప్రభు, తాటికొండ కృష్ణ, గుడిగ రఘు, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఎస్కె సలీమ, ఈ చంద్రశేఖర్, బి. జగదీష్, కొప్పు నిరంజన్, బి. దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మణిమాల, విజయ, బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, స్టేట్ కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, హెల్త్కార్డుల విషయంలో త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. మామిడి సోమయ్య, బండి విజయ్కుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితూడి బాపూరావు ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాన్ని విస్తృతస్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బహిష్కరణకు గురైన వారికి ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి నవంబర్ 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్పల్లి మండలానికి సంబంధించిన ఐదు లక్షల 85 వేల రూపాయల విలువ గల 27 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు అలాగే మెట్పల్లి పట్టణానికి చెందిన 37 లక్షల 8 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు మెట్పల్లి మండలం మెట్పల్లి పట్టణానికి సంబంధించి మొత్తం 9 లక్షల 63 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సత్య సాయి బాబా రథోత్సవం ఊరేగింపు

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సత్యసాయి భక్తులు...
సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హాకీం విశ్వప్రసాద్...



నాగర్ కర్నూల్ నవంబర్ 13(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు రాత్రి బాబా వారి రథోత్సవం ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. సత్య సాయి బాబా మందిర ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హాకిం విశ్వప్రసాద్ ప్రారంభించారు. భగవాన్ బాబా వారు స్వయంగా నాగర్ కర్నూల్ కు 1979 మార్చి 30న వచ్చారని అన్నారు. సత్యసాయి భక్తులు బాబా వారి నామస్మరణ మరియు ప్రత్యేక భజనలు బాలవికాస్ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, పట్టణంలో ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ట్యాంక్ బండ్ రోడ్, సంత బజార్, మెయిన్ రోడ్, రామాలయం విధి, రాంనగర్ కాలనీ, ప్రధాన వీధుల గుండా బాబా వారి రథోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ, సత్యసాయి యువత, బాలవికాస్, భజన మండలి, మహిళా మండలి, సేవాదళ్, సాయి భక్తులు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు

సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్



సిద్దిపేట, 13 నవంబర్ (వుదయం ప్రతినిధి): నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దిపేట పట్టణంలో గురువారం వడ్డెర కాలనీలో ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు, మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉ ంటే, అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం, కానిస్టేబుల్ లింగం %ు% కనుకయ్య, మహిళా కానిస్టేబుల్ చిత్ర పాల్గొన్నారు.

## సురభి మెడికల్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

సిద్దిపేట, 13 నవంబర్ (వుదయం ప్రతినిధి): రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా సిద్దిపేట అర్బన్ మండలం లోని సురభి మెడికల్ కాలేజీలో మెరుగైన వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం లోని మిట్టపల్లి గ్రామంలో సురభి మెడికల్ కాలేజీలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ మాట్లాడుతూ కార్పొరేట్ తరహాలో సురభి కళాశాలలో ఉ చిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి అని అన్నారు

# కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల నిరసన




కోరుట్ల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) నిర్మల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాది పుట్ట అనిల్ కుమార్ పై పోలీస్ దాడిని నిరసిస్తూ గురువారం కోరుట్ల బార అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయకుమార్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థ పైనే దాడులుగా భావిస్తున్నామన్నారు న్యాయ పరిరక్షణ న్యాయవాదుల భద్రతకై అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరిగితే న్యాయవాదులమంతా ఏకమై పోరాడుతామన్నారు అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచైనా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కొరకు ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు అనంతరం ఇటీవల ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించి గాయపడిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్ జాయింట్ సెక్రటరీ చిలువేరి రాజశేఖర్ స్పోర్ట్స్ సెక్రటరీలు ఫసియుద్దీన్ సుతారి నవీన్ కుమార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కడకుంట్ల సదాశివరాజు గోనె సదానంద్ నేత చాప వందన జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాసభక్తుల రాజశేఖర్ ఊరడి నరేందర్ లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్ సీనియర్ న్యాయవాదులు చాప కిషోర్ కొలుగూరి శ్రీపతిరావు పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించి డిస్టింగ్షన్ లో పాసైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు మెడల్స్ అందజేత...

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**




జగిత్యాల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇండక్షన్ ప్రోగ్రామ్ వైట్ కోట్ సెర్మోని కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేసి మొదటి సంవత్సరం లో ఉత్తమ పలితాలు సాధించి డిస్టింగ్షన్ లో పాసైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేసి సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ని మెమెంటో అందజేసి శాలువా తో సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సహకారంతో 40 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదలతో మెడికల్ కాలేజీ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయని మెడికల్ కళాశాలలో సమస్యలు ఉంటే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు మెడికల్ విద్యాభ్యాసంలో ఫలితాలతో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యం వైద్యుడు సేవా భావం ఉన్నపుడే వైద్య వృత్తిలో రాణిస్తారు మెడికల్ అభ్యాసం తో పాటు వైద్య రంగంలో నూతన సాంకేతికత పై కూడా పట్టు ఉండాలని ఎన్ఎంసి ప్రకారం అన్ని రూల్స్ పాటిస్తూ ఉండడం వల్లనే జగిత్యాల మెడికల్ కళాశాల కు ఆమోదం లభించిందని యోగా మెడిటేషన్ అదనపు కార్యక్రమాలు మెడికల్ కాలేజీలో చేపట్టడం అభినందనీయమని మొదటి సంవత్సరంలో ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ సూపరిండెంట్ డాక్టర్ కృష్ణ మూర్తి వైస్ ప్రిన్సిపాల్ అర్చన ప్రొఫెసర్స్ హెచ్ ఓ డి లు మెడికల్ విద్యార్థులు తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం...

జగిత్యాల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) 2025 - 26 విద్యా సంవత్సరమునకు గాను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9వ 10వ తరగతి బీసీ అండ్ ఈ బీసీ విద్యార్థులు ఆన్లైన్లో ఉపకార వేతనముల కొరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి సునీత దరఖాస్తులు ఆహ్వానించడమైనది. కావున జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్హులైన విద్యార్థులందరి చేత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విధంగా చేయగలరు ఇట్టి సదవకాశాన్ని జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగించుకోగలరు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ పాస్ వెబ్సైట్ ద్వారా http:// Telanganaepass.Cgg.gov.in నందు దరఖాస్తు చేసుకున్న హార్డ్ కాపీలను ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం జగిత్యాలలో నవంబర్ 25వ తేదీ లోపు సమర్పించగలరు. దీనివెంట జతపరచవలసిన ధృవీకరణ పత్రములు దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన అర్హత వివరములు కులం ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ పట్టణ ప్రాంత 1,50,000 పట్టణ ప్రాంతం 2 లక్షల రూపాయలు లోపు) విద్యార్థి బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ స్టడీ సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజు ఫోటో సమర్పించవలసిన పత్రములు అన్ని ప్రధానోపాధ్యాయులు సంతకం చేసి సమర్పించగలరు ప్రతి విద్యార్థికి 4 వేల రూపాయల చొప్పున ఉపకార వేతనములు మంజూరు చేయడం జరుగుతుంది

## భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం.



కోరుట్ల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) వరంగల్లో ఒక దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది కొంతమంది విద్యార్థి సంఘ సభ్యులు పాఠశాల యాజమాన్యంపై శారీరక దాడులకు పాల్పడ్డారు ఇట్టి ఘటనను కోరుట్ల ట్రస్మా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రాస్మా కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎంఏ భారీ సెక్రటరీ వెంకటేష్ తెలిపారు పాఠశాలలో విద్యాశాంతి క్రమశిక్షణకు నిలయాలు ఇలాంటి చర్యలు విద్యా వాతావరణాన్ని భంగ పరుస్తాయి ఇలాంటి ఘటనలు పునరావత కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు సమ్యమనముతో సత్సంబంధాలను కలిగి ఉండాలని కోరుట్ల ట్రస్మా డిమాండ్ చేస్తుంది అలాగే బాధిత పాఠశాల యాజమాన్యానికి పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు కోరుట్ల ట్రస్మాకి చెందిన పాఠశాల నిర్వాహకులు ప్రతినిధులు కోరుట్ల పట్టణ కేరళ స్కూల్లో సమావేశమై ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు ఈ సమావేశంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ ఎంఏ భారీ వెంకటేష్ దీపక్ మహదేవ్ సత్యనారాయణ బాలాజీ రాజేంద్రప్రసాద్ దామోదర్ రమేష్ సిద్ధార్థ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో 34 లక్షల 3 వేల 944 రూపాయల విలువగల 34 కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 2 లక్షల 78 వేల రూపాయల విలువ గల 11 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత...

**- నాగులపేట మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి**



కోరుట్ల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులు లవంగా అరుణ్ సోనీ దంపతులకు అందజేసిన నాగులపేట గ్రామ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో నాగులపేట గ్రామ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటు పేస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి నాయకులు సుధాకర్ నారాయణరెడ్డి ఖయ్యూం కే గంగారెడ్డి అంజయ్య జాల చిన్న మొండయ్య మల్లేష్ రాజలింగం గంగారెడ్డి గ్రామ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక సందర్శన...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణంలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రిన్సిపాల్ తో మాట్లాడి పాఠశాల కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు రిజిస్టర్ను పరిశీలించి ఏయే తరగతుల్లో ఖాళీలు ఉన్నాయో సమీక్షించారు విద్యార్థులతో మాట్లాడి వారి చదువుపై సౌకర్యాలపై ఆరా తీశారు చదువులో ముందుండి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని విద్యార్థులకు ప్రోత్సహించారు విద్యార్థుల భవిష్యత్తు బాగుపడేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కర్రలు ఇనుప సామాన్ వేలం...

కోరుట్ల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత కర్రలు ఇనుప సామాను వేలం వేయడానికి నిర్ణయించడమైనది ఇట్టి వేలంలో ఆసక్తిగల అభ్యర్థులు పాల్గొనగలరు తేదీ 19 11 2025 బుధవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ కన్వీనర్ కే గంగాధర్ నువ్వు తెలిపారు మరిన్ని వివరాలపై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9492456612.

## మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం...

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి): జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం వార్డులో 15 లక్షల రూపాయలతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం 2300 మద్దతు ధర ప్రకటించినా ఎఫ్సిఐ నిబంధనల వల్ల రాష్ట్రం ధాన్యం సేకరణతో రాష్ట్రానికి 3వేల కోట్ల నష్టం వస్తుందని అట్టి నష్టాన్ని కేంద్రం భరించాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం ఆరబెట్టి అమ్మడం ద్వారా సరైన మద్దతు ధర పొందవచ్చునన్నారు రైతులు నూతన సాంకేతికత ఉపయోగించి దేశంలో రాష్ట్రంలో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించాలని అప్పుడే లాభాలు వస్తాయన్నారు కండ్ల పల్లి చెరువు పునరుద్ధరణ కు 27 లక్షల మంజూరు చేయటం జరిగిందని అధికారుల నిర్లక్ష్యం తో నాసిరకం పనులు జరిగాయని లింగం పెట్ గోవింద్ పల్లి లో %ఎ% ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ప్లాట్ లు పెట్టేటప్పుడు యజమానులు ఆలోచన చేయాలని ప్లాస్టిక్ నివారణ ప్రజల అందరి బాధ్యత అన్నారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మెప్మా కు ఆదాయం రావడం అభినందనీయమని మహిళ సంఘాలు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు తో శుభ కార్యక్రమాలకు ఇవ్వడం వల్ల ఆదాయం పొందే అవకాశం ఉందని ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలన్నారు రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయని అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని జగిత్యాల అభివృద్ధి నా లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు మహిళా సంఘాల అభ్యున్నతి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పట్టణం నలు వైపులా మార్కెట్ లు పార్కులు ఏర్పాటు చేయటం జరిగిందని 15వ వార్డులో 2 కోట్ల 21 లక్షల తో పనులు జరిగాయని రోడ్డు వేసేటపుడు మొక్కలు నాటడం కోసం స్థలం కేటాయించాలని అధికారులకు సూచించారు పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ ఆనంద్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు అడువాల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ మెప్మా ఏఓ శ్రీనివాస్ ఏఈ అనిల్ శరన్ టిపిబిఓ శ్రీకర్ టిఎంసి రజిత నాయకులు డిష్ జగన్ కుసరి అనిల్ పిట్ట ధర్మరాజు శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రావు పంబాల రాము కూతురు రాజేష్ దుమాల రాజ్ కుమార్ శరత్ రావు కూతురు శేఖర్ లింగారెడ్డి కోటేశ్వర రావు ఏనుగుల రాజు అభి శ్రీనివాస్ కుసరి రాజు గాదె కార్తీక్ కుసరి రవి ఏనుగుల రవి సాగర్ రాజు శేఖర్ మల్లయ్య పాపయ్య సంకె మహేష్ రహీం మున్సిపల్ అధికారులు వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం భరోసా...

**- రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల నవంబర్ 13 (ప్రుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ వారికీ భరోసా కల్పిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు గురువారం కలెక్టరేట్ ఐవోసి హాలు లో జిల్లా సంక్షేమ శాఖ ముద్రించిన వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్లని ఆవిష్కరించారు ఈసందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు అనంతరం మంత్రి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లోంచి 15 శాతం వరకు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు జిల్లాలోని వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేశామన్నారు వయోవృద్ధులకు సేవలందిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను వారి సంఘ ప్రతినిధులను అభినందించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్లు బిఎస్ లత బి రాజా గౌడ్ జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి నరేష్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి అశోక్ రావు కోశాధికారి వి ప్రకాష్ రావు యాకుబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు తాకి గాయపడిన విద్యార్థికి మంత్రి మానవతా సహాయం...

**- ఎంత ఖర్చైనా సరే... పిల్లవాడి ప్రాణం ముఖ్యం...**

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల నవంబర్ 12 (ప్రుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు ఎస్సీ బాలుర వసతి గృహంపై గత సెప్టెంబర్లో పిడుగు పడటంతో విద్యార్థి బొల్లె హిమేష్ చంద్ర (8వ తరగతి) తీవ్రంగా గాయపడ్డాడు టెర్రస్ పై ఆరేసిన దుస్తులు తీసుకురావడానికి వెళ్లిన హిమేష్ పై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడింది క్షణాల్లోనే మంటలు వ్యాపించి అతని చేతులు వెన్ను తీవ్రంగా కాలిపోయాయి. వసతిగృహ సిబ్బంది వెంటనే బాలుణ్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి ఆపై పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు పిడుగు ప్రభావంతో భవనం పైకప్పు గోడలు పగిలిపోయాయి స్లాబ్ పెచ్చు లూడి మంచాలపై పడగా ఆ సమయంలో విద్యార్థులు బయట ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది మొదట ట్రాన్స్ఫార్మర్ పేలిందని భావించిన అధికారులు విద్యుత్ శాఖ ఏఈడీ జవహర్లాల్ నాయక్ పరిశీలనలో భవనంపై నేరుగా పిడుగు పడినట్లు తేలింది. ఇట్టి ఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. తీవ్ర గాయాలైన పాలైన విద్యార్థి పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటి వరకు దాదాపు 5 సార్లు స్వయంగా తన సిబ్బందిని వెంటబెట్టుకొని ఆస్పత్రి సంబందించి వైద్యులంబిస్తున్న చికిత్సను తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించేలా ఎప్పటికప్పుడు ఆయన వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్కు ఫోన్ చేసి ఆదేశిస్తూ విద్యార్థికి అత్యుత్తమ వైద్యం అందించండి ఎంత ఖర్చైనా సరే పిల్లవాడి ప్రాణం ముఖ్యం అని స్పష్టంగా చెప్పారు దీంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని హిమశ్కు ప్రత్యేక వైద్యం అందేలా యశోద ఆసుపత్రిలో చేర్పించారు వైద్యులు నెల రోజుల పాటు చికిత్స అందించి ప్లాస్టిక్ సర్జరీ చేశారు చికిత్స ఖర్చు దాదాపు 18 లక్షల రూపాయల కావడంతో సాధారణ కుటుంబం భరించలేని స్థితి ఏర్పడింది విషయం తెలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మానవతా దృక్కోణంతో నిర్ణయం తీసుకున్నారు. మొత్తం వైద్య ఖర్చును సంక్షేమ శాఖ (ఎస్ సి డి డి) నిధుల నుండి చెల్లించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు దాంతో ఎస్ సి డి డి కమిషనర్ క్షితిజ యశోద ఆసుపత్రికి చెల్లించాల్సిన బిల్లును చెక్కు రూపంలో అందజేశారు. హిమేష్ చంద్ర స్వగ్రామం మల్యాల మండలంలోని మద్దుట్ గ్రామం అతని తండ్రి బొల్లె శ్రీనివాస్ ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో కూలీగా పనిచేస్తున్నారు కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వార్త విన్న ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో కుమారుడు కోలుకున్నాడని తెలుసుకున్న తండ్రి భావోద్వేగంతో మాట్లాడుతూ నా బిడ్డ ప్రాణం నిలబెట్టింది ప్రభుత్వం అడ్లూరి లక్ష్మణ్ చూపిన దయ మానవతా గుణం మా కుటుంబం ఎప్పటికీ మరచిపోలేదు. ప్రాణం నిలబెట్టిన మానవతా సహాయం: యశోద ఆసుపత్రిలో నెలరోజుల చికిత్స అనంతరం హిమేష్ చంద్ర పూర్తిగా కోలుకొని ఇంటికి చేరుకున్నాడు ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉంది ఒక చిన్నారి ప్రాణాన్ని రక్షించడంలో మంత్రి అడ్లూరి చూపిన మానవతా స్పందన దయా హృదయం జగిత్యాల ప్రజల హృదయాలను తాకింది ప్రజల మధ్య ఇప్పుడు ఒకే మాట వినిపిస్తోంది మానవత్వమే అసలైన గొప్పతనం అది చూపించారు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అని ఈ సంఘటన మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది ఈ ఘటనతో జగిత్యాల జిల్లా ప్రజల అభిమానాన్ని ప్రేమను చూరగొన్నారని జిల్లా వాసులు చెబుతున్నారు.